# బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ విజయ, కలెక్టర్ రవి

- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్
- ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెల పంపిణీ

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 6: ఆడబిడ్డలు బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్ గ్రామంలో శుక్రవారం ఆయన మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, ఆడబిడ్డలు బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ చీరెలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 250 రకాల డిజైన్లలో చీరెలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

***గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం***

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కేసీఆర్ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. మొగ్దుంపూర్ గ్రామంలో యువకులకు ఆయన స్పోర్ట్స్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని పిలుపునిచ్చారు.

***కానిస్టేబుళ్లకు సత్కారం***

మొగ్దుంపూర్ గ్రామంలో సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన 9 మంది యువకులను రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ శాలువాలతో సత్కరించారు. గ్రామీణ ప్రాంత యువత అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ విజయ, కలెక్టర్ బీ గోపి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్, తహసీల్దార్ నవీన్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, కరీంనగర్ సింగిల్ విండో చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ జక్కం నర్సయ్య, ఎంపీటీసీ దామరపల్లి పుష్ప, వైస్ ఎంపీపీ వేల్పుల నారాయణ, ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, అంజిరెడ్డి, కందుల రమేశ్, రాజేశ్వర్‌రావు, మల్లారెడ్డి, ఉపసర్పంచ్ తిరుపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


ఆడబిడ్డకు చీర అందజేస్తున్న మంత్రి గంగుల

# ఆశీర్వదించండి. అభివృద్ధి చేస్తా


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

- గృహలక్ష్మితో పేదల సొంతింటి కల సాకారం
- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- చొప్పదండిలో లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు, బతుకమ్మ చీరెల పంపిణీ

చొప్పదండి, అక్టోబర్ 6: వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హామీ ఇచ్చారు. చొప్పదండిలోని 'వరలక్ష్మి' ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఆయన గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు, మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గృహలక్ష్మి పథకంతో పేదల సొంతింటి కల సాకారం అవడంతో పాటు మనకు నచ్చిన విధంగా ఇంటి నిర్మాణం చేసుకోవచ్చని తెలిపారు. గృహలక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న ఆర్థిక సాయంతో లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. ఆడబిడ్డలు బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ చీరెలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గుంట రవి, సర్పంచులు శంకర్, సురేశ్, వెల్మ నాగిరెడ్డి, లావణ్య, లింగయ్య, లత, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, కౌన్సిలర్లు మాడూరి శ్రీను, కొత్తూరి మహేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు మాచర్ల వినయ్, గన్ను శ్రీనివాస్‌రెడ్డి, రాపెల్లి ఐలయ్య, గాండ్ల లక్ష్మణ్, పెద్దెల్లి అనిల్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు, మార్కెట్, సింగిల్‌విండో డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు విద్యను బలోపేతం చేసేందుకే..

- స్కూళ్లలో ఉదయం టిఫిన్ పంపిణీ
- ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్
- పాఠశాలల్లో అల్పాహారం పథకం ప్రారంభం

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 6: సీఎం కేసీఆర్ విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలుపుతున్నారని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. 21వ డివిజన్ అంగడిబజార్‌లోని ప్రాథమిక పాఠశాలలో సీఎం కేసీఆర్ బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రారంభించి మాట్లాడారు. అమ్మ బిడ్డ ఆకలి తీర్చినట్లు సీఎం కేసీఆర్ పిల్లల కడుపు నింపేందుకు అల్పాహారం పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే చందర్ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ అదనపు కలెక్టర్ అరుణశ్రీ, జడ్పీటీసీ ఆము ల నారాయణ, కార్పొరేటర్ కౌశిక లత, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, ఎంఈవో సంపత్‌రావు, అధికారి స్వరూపారాణి, హెచ్‌ఎం ఆకుల మనోహర్‌రావు, ఉపాధ్యాయులు శారద, అనిత, బీఆర్ఎస్ నాయకులు కౌశికహరి, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఇసంపల్లి తిరుపతి, అతరొద్దీన్ ఉన్నారు.

***పౌష్టికాహారం అందిస్తే ఏకాగ్రత మెరుగు***

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 6 : జిల్లాలో ఉన్న 549 ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నామని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ తెలిపారు. పెద్దపల్లి అమర్‌నగర్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, కలెక్టర్ కలిసి సీఎం అల్పాహారం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు కలెక్టర్, ఎమ్మెల్యే స్వయంగా టిఫిన్ వడ్డించారు. వారితో కలిసి టిఫిన్ చేశారు. టిఫిన్ నాణ్యత, రుచిపై కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉదయం అల్పా హారం అందించడం ద్వారా వారి ఎదుగుదలకు దోహదపడడంతో పాటు తరగతి గదిలో ఏకాగ్రత మరింత మెరుగ వుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, డీఈవో డి. మాధవి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ పీఎం షేక్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

***పౌష్టికాహారాన్ని అందించేందుకు బ్రేక్ ఫాస్ట్***

మంథని రూరల్, అక్టోబర్ 6: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకే సీఎం కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్ స్కీం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. కాకర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహారం పంపిణీ పథకాన్ని జడ్పీ చైర్మన్ ప్రారంభించారు. విద్యార్థులకు టిఫిన్ వడ్డించి, వారితో కలిసి అల్పాహారం తిన్నారు.అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పెరటి కూరగాయాల విత్తనాలను ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో హనుమా నాయక్, ఎంపీపీ కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, ఎంఈవో దాసరి లక్ష్మి, ఏపీఎం పద్మ, సీడీపీఓ పద్మ, వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్, సర్పంచ్ కన్నెబోయిన పద్మ కొమురయ్యపాల్గొన్నారు.

# విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం


సర్టిపికెట్లు అందుకున్న విద్యార్థులతో నిర్వాహకులు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 6: జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ కళాశాల(అటానమస్)లో శుక్రవారం శామ్‌సంగ్ కంపెనీ, టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో కోడింగ్ అండ్ ప్రోగ్రామింగ్ సర్టిఫికెషన్ కోర్సు రెండో బ్యాచ్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. కళాశాలలో ఇలాంటి సర్టిఫికెషన్ కోర్సులు మరిన్ని నిర్వహిస్తామని, విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ సీహెచ్ మారుతి మాట్లాడుతూ, విద్యార్థులు కంప్యూటర్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వీ బిలివ్ కన్సల్టింగ్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ జ్ఞానేందర్ రెడ్డి మాట్లాడుతూ, కోర్సు తదనంతరం ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు. సురేందర్ రెడ్డి, ఓదెలుకుమార్, ప్రియ, లాలూ దరావత్, అజీజ్, ఆంజనేయులు, రాజశేఖర్ పాల్గొన్నారు.

# యశోద దవాఖానలో అరుదైన శస్త్ర చికిత్స


వివరాలు వెల్లడిస్తున్న యశోద దవాఖాన వైద్యుడు

విద్యానగర్, అక్టోబర్ 6: మెడలో రక్తనాళాలు దెబ్బతిని ప్రాణపాయ స్థితిలో ఉన్న మహిళకు అరుదైన శస్త్ర చికిత్స అందించగా, సాధారణ స్థితికి వచ్చినట్లు సికింద్రాబాద్‌లోని యశోద దవాఖాన వైద్యులు కేఎస్ కిరణ్, బీజే రాజేశ్, విశ్వనాథ్ తెలిపారు. కరీంనగర్‌కు చెందిన విజయ మెడలో రక్తనాళాలు దెబ్బతిని స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానకు తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షలు చేసి రక్తనాళాలు దెబ్బతిన్నట్లు గుర్తించి అధునాతన పద్ధతిలో శస్త్ర చికిత్స చేశారు. ప్రస్తుతం విజయ కోలుకున్నట్లు వైద్యులు తెలిపారు. కాగా, యశోద దవాఖాన వైద్యులకు విజయ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏసీపీ కార్యాలయం తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న సీపీ సుబ్బారాయుడు

రాంనగర్, అక్టోబర్ 6: కరీంనగర్ టౌన్ ఏసీపీ కార్యాలయాన్ని సీపీ సుబ్బారాయుడు శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, మహిళా పోలీస్ స్టేషన్ వారీగా ఎస్సీ, ఎస్టీ, గ్రేవ్ కేసుల నమోదు, వాటి పురోగతిపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఎన్‌బీడబ్ల్యూలను త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని, ఎన్నికలు సమీపిస్తున్నందున మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి తగు అవగాహన కలిగి ఎన్నికల నేరాల పట్ల జాగరుకతతో ఉండాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. టౌన్ ఏసీపీ నరేందర్, వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, మహిళా పీఎస్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డీటీసీని కలిసిన ఆర్టీసీ డీఆర్ఎం


డీటీసీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీఆర్ఎం

తెలంగాణచౌక్, అక్టోబర్ 6: కరీంనగర్ డీటీసీ మామిళ్ల చంద్రశేఖర్ గౌడ్‌ను శుక్రవారం ఆర్టీసీ కరీంనగర్ డీఆర్ఎం భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రైవేట్ వాహనాల్లో అక్రమ రవాణాను అరికట్టి ఆర్టీసీకి సహకరించాలని కోరగా, సానుకూలంగా స్పందించిన డీటీసీ చంద్రశేఖర్ గౌడ్ పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు డీఆర్ఎం భూపతిరెడ్డి తెలిపారు. ఇక్కడ ఆర్టీసీ పీర్వో మల్హార్‌రావు ఉన్నారు.

## యువకులకు సన్మానం

ముత్తారం, అక్టోబర్ 6 : పోలీస్ కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన యువకులను ముత్తారం మాజీ ఎంపీపీ , రైతుబంధు మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి ఆధ్వర్యంలో లక్కారం పంచాయతీ పాలకవర్గ సభ్యులు సన్మానించారు. లక్కారం గ్రామానికి చెందిన దయ్యాల సంతోష్ ఏఆర్ కానిస్టేబుల్‌గా, బీడిద సాగర్ జైలుశాఖ కానిస్టేబుల్‌గా, మంథని అఖిల్ ఆర్మీ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జమ్మూకాశ్మీర్‌లో విధులు నిర్వహించేందుకు వెళ్తుండగా వారిని శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అత్తె లలిత, ఎంపీటీసీ ఒద్ది తిరుమలతిరుపతి, ఉప సర్పంచ్ జంగ తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు స్వరూప సారయ్య, నరేశ్, అయిలమ్మ పోశాలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 6: జిల్లా కేంద్రానికి చెందిన 15మంది యువతి యువకులు పోలీస్ కానిస్టేబుల్ కొలువులు సాధించారు. ప్రభుత్వ ఐటీఐ క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేశ్ వారిని సన్మానించి అభినందించారు.